ప్రజాశక్తి

శనివారం 31 డిసెంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి



తాండవ-ఏలేరు కాలువ లింక్ ప్రాజెక్ట్ శంకుస్థాపనలో సిఎం జగన్మోహన్ రెడ్డి

- త్వరలో ఏలేరు-తాండవ కెనాల్ లింక్ ప్రాజెక్టు పనులు
- అభివృద్ధి పనుల ప్రారంభంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి
- బలిఘట్టం వద్ద ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం ప్రాంతం రూపురేఖలు మరికొద్దిరోజుల్లో మారబోతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడివుందన్నారు. వైద్య సేవలు అందుబాటులోలేని ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నర్సీపట్నం మండలం జోగినాథునిపాలెం వద్ద మెడికల్ కాలేజీ, ఏలేరు-తాండవ కెనాల్ లింక్ ప్రాజెక్టు పనులు, నర్సీపట్నం రోడ్డు విస్తరణ పనులకు సిఎం శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ ప్రాజెక్టు పనులు పూర్తయితే అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. రూ. రూ.986 కోట్ల విలువైన పనులు పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాటా ్డుతూ అన్‌రాక్ కంపెనీలో నిర్వాసితులకు రెండు సెంట్లు స్థలం ఇప్పించాలని సిఎంను కోరారు. గొలుగొండ మండలం దేవీపట్నం రోడ్డు పనులకు అటవీ అనుమతులు వచ్చేలా చూడాలన్నారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి కోసం పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు.

సిఎంకు ఘనస్వాగతం

నర్సీపట్నం పర్యటనకు వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వైసిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బలిఘట్టం వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ వద్ద సిఎంకు మంత్రులు బూడి ముత్యాలనాయుడు, రాజన్నదొర, అమర్‌నాథ్, రజని, దాడిశెట్టి రాజా, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, అనకాపల్లి, అరకు ఎంపీలు డాక్టర్ బివి.సత్యవతి, మాధవి, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, మిగతా 2లో..



పోలీసు నిర్బంధంలో ఉన్న సిపిఎం నేత అప్పలరాజు

అక్రమ అరెస్టులను ఖండించండి

- సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనకాపల్లి జిల్లాలోని జోగినాథునిపాలెంలో మెడికల్ కాలేజీ శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఎస్.రాయవరం మండల నాయకులు ఎం.సత్తిబాబులను అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఒక ప్రకటన విడుదల చేశారు. సిఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు అత్యుత్సాహంతో సిపిఎం నాయకులను నిర్బంధించి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం తగదన్నారు.



జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, బాధితులు

పింఛన్ల రద్దుపై నిరసనలు

పునరుద్ధరించాలని నేతల డిమాండ్ వార్త 2లో..

కార్మిక చైతన్య యాత్రకు అపూర్వ స్వాగతం

పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

వేతనాలు పెంచాలి : సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు డిమాండ్



అనకాపల్లిలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - విలేకరుల బృందం

భీమవరంలో తలపెట్టిన సిఐటియు రాష్ట్ర 16వ మహాసభను పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభమైన కార్మిక చైతన్య యాత్ర విశాఖ జిల్లా నుంచి అనకాపల్లి జిల్లాలోకి శుక్రవారం ప్రవేశించింది. ఈ యాత్రకు ఎక్కడికక్కడ ప్రజలు, కార్మికులు ఘన స్వాగతం పలికారు. లంకెలపాలెం, అనకాపల్లి, అచ్యుతాపురం ప్రాంతాల్లో సభలు జరిగాయి. యాత్రకు స్వాగతం పలుకుతూ మడుతూరు జంక్షన్ నుంచి అచ్యుతాపురం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఆయా చోట్ల సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడారు.

అనకాపల్లి : కార్మికులు పోరాటాల ద్వారానే బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో ముఠా కార్మిక చట్టాలను సాధించారని, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తే సాధించలేనిది ఏమీ లేదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు అన్నారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో శుక్రవారం కార్మిక చైతన్య యాత్ర అనకాపల్లి చేరుకుంది. ఈ సందర్భంగా బాటా సెంటర్ వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా మందస నుంచి భీమవరం వరకు ఈ జాతా సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం లేదా అమ్మేయడానికి పూనుకోవడాన్ని తమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికే మిగతా 2లో..



కోలాటంతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మొదటి పేజీ తరువాయి..

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి

ఎస్‌పి గౌతమిశాలి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణయాదవ్, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, గొల్ల బాబూరావు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కన్నబాబురాజు, అదీప్‌రాజ్, భాగ్యలక్ష్మి, శెట్టి ఫాల్గుణ, నర్సీపట్నం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, చింతకాయల అనిత, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, పి.బాలరాజు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, ఆర్‌డిఒ భవానీశంకర్, తదితరులు స్వాగతం పలికారు.

రోడ్ షో

బలిఘట్టం హెలిప్యాడ్ నుంచి జోగినాధునిపాలెం సభా ప్రాంగణం వరకు సిఎం జగన్మోహన్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. రోడ్డు పొడవునా వున్న ప్రజలకు ఆయన అభివాదం చేసుకుంటూ సభ వద్దకు చేరుకున్నారు.

తీవ్ర పోలీసు నిర్బంధం

సిఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేశారు. ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎం.అప్పలరాజును, అడ్డురోడ్డులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణను గురువారం రాత్రి అదుపులోకి తీసుకుని ఎస్.రాయవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. నర్సీపట్నం, బుచ్చయ్యపేట, మాడుగుల, గొలుగొండ మండలాల్లో టిడిపి, జనసేన, సిఐటియుకు చెందిన పలువురు నాయకులను హౌస్ అరెస్టులు చేశారు.

కార్మిక చైతన్య యాత్రకు అపూర్వ స్వాగతం

ఆంధ్రప్రదేశ్‌లో గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీకి అప్పగించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా మారుస్తున్నాయని దుయ్యబట్టారు. రోజూ దేశభక్తి జపం చేసే బిజెపి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దక్షిణ కొరియా దేశానికి చెందిన పోస్కో కంపెనీకి కట్టబెట్టే కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఉద్యమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయన్నారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం సమగ్ర చట్టం తేవాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ బోనస్, ఇఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బేబీ రాణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, మండల కార్యదర్శి పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ముఠా కార్మిక సంఘం నాయకులు భీశెట్టి అప్పారావు, కాపుశెట్టి అప్పారావు, బి.ఉమామహేశ్వరరావు, కె.తేలయ్య బాబు, డి.శ్రీనివాసరావు, బి.నూకఅప్పారావు, లంక అప్పారావు, బొందల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు, ప్రజానాట్య మండలి బృందగీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

పరవాడ: మండలంలోని లంకెలపాలెం జంక్షన్‌లో కార్మిక చైతన్య యాత్రకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ఫార్మా సిటీలో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. వరుస ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, ప్రభుత్వ శాఖల అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని మండిపడ్డారు భద్రత ఆడిట్‌ను ఫార్మా పరిశ్రమల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత కాలుష్యానికి కారణమైన రాంకీపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బేబీ రాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. నాయకులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, కె.రమణి, కె.వెంకట్రావు, కె.పోతినాయుడు, డి.దేముడు, సిహెచ్.అమ్మన్నాయుడు పాల్గొన్నారు.

బైకు ర్యాలీతో స్వాగతం

అచ్యుతాపురం : కార్మిక చైతన్యయాత్ర జీపు జాతాకు శుక్రవారం మడుతూరులో కార్మికులు స్వాగతం పలికారు. మడుతూరు జంక్షన్ నుంచి అచ్యుతాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ఎస్ఇజెడ్‌లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అగ్ర నాయకత్వంతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కార్యదర్శి సోమినాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాజన్న, అప్పలనాయుడు, సత్తిబాబు పాల్గొన్నారు.

పవన్‌పై విమర్శలు తగవు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శివ శంకరరావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కు ప్రజల్లో వున్న ఆదరణ చూసి ముఖ్యమంత్రి సహించలేక ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఆరోపించారు.

పింఛన్ల రద్దుపై నిరసనలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రద్దు చేసిన వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను యథావిధిగా కొనసాగించాలని సిఐటియు జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జివిఎంసి జోన్ - 4 కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం నాయకులు వై.రాజు మాట్లాడుతూ కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, కారు ఉందని, ఇల్లు ఉందని కుంటి సాకులు చెబుతూ పెన్షన్ రద్దు చేయడం దుర్మార్గమన్నారు. నిలువ నీడలేని వృద్ధులకు ఎకరాల ఆస్తులు ఉన్నట్టు అధికారులు నోటీసులు ఇచ్చి పెన్షన్‌ని రద్దు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున వాలంటీర్ల వ్యవస్థ ఉన్నప్పటికీ ఇటువంటి అన్యాయం జరగడం శోచనీయమన్నారు. సంఘం జోన్ కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి మాట్లాడుతూ కనీసం నిలబడ్డానికి కూడా ఓపిక లేని వృద్ధులు నేడు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని, వీరిని చూస్తే ప్రభుత్వం పెన్షన్ రద్దుచేసి ఎంత అన్యాయం చేసిందో అర్థమవుతుందని తెలిపారు. యథావిధిగా పెన్షన్లు కొనసాగించాలని, లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జోన్ నాయకులు ఎం.సుబ్బారావు, కె.నర్సింగరావు, బాధిత వృద్ధులు దేవుడమ్మ, వరలక్ష్మి, అప్పారావు, ఎల్లమ్మ, పాపాయమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

వికలాంగుల సంఘం ఆధ్వర్యాన..

రద్దు చేసిన వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు వై డేవిడ్ రాజు డిమాండ్ చేశారు. పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు గంటసేపు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు మారేడిపూడి రమేష్ బాబు, ఎస్.మల్లీశ్వరి, గరికిన చంద్రశేఖర్, పులిగి శ్రీనివాస, కానూరు శంకరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రగతి పథంలో విఎంఆర్‌డిఎ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గడిచిన సంవత్సర కాలంలో విఎంఆర్‌డిఎ ప్రగతి పథంలో పయనించిందని సంస్థ కమిషనర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. విఎంఆర్‌డిఎ పరిధిలో జరిగిన కార్యక్రమాలపై ఆయన శుక్రవారం వార్షిక సమావేశం ఏర్పాటు చేసి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జగనన్న కాలనీల పేరుతో 5000 ఎకరాల్లో 81 లే అవుట్లు వేశామని, ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ఇప్పటి వరకూ రూ.150 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ లే అవుట్ల ద్వారా 1,35,000 మందికి లబ్ధి చేకూరనుందన్నారు. ఎమ్‌ఐజి స్మార్ట్ టౌన్‌షిప్ విషయానికి వస్తే ఇప్పటివరకు 13 లే అవుట్లలో అభివృద్ధికి ఏర్పాట్లు జరిగాయని, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నంలకు చెందిన లే అవుట్లలో ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. 450 ఎకరాల భూమిని తీసుకొని తద్వారా 3370 ప్లాట్లు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. వాణిజ్య అవసరాల నిమిత్తం 11 అంతస్తుల ఎత్తులో సిరిపురంలో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ సెంటర్ నిర్మిస్తున్నామని తెలిపారు. రూ.10 కోట్ల వ్యయంతో బీచ్ రోడ్‌లో నిర్మిస్తున్న సీ హరియర్ ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం పూర్తయిందని, వచ్చే నెలలో దాని ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడించారు. కన్వెన్షన్ సెంటర్ల విషయానికొస్తే విఎంఆర్‌డిఎ పరిధిలో పెందుర్తి మండలం చీమలాపల్లిలో ఒక ప్రాజెక్టు, ఎండాడ దిశా పోలీస్ స్టేషన్ వద్ద మరో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని తెలిపారు. రామ్‌నగర్‌లో 13.5 కోట్ల వ్యయంతో ఒక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించామన్నారు. లే అవుట్లకు, భవనాలకు ఇచ్చిన అనుమతులను, వచ్చిన ఆదాయాన్ని వివరించారు. ఫారెస్ట్ వింగ్ విషయానికి వస్తే పచ్చదనం, పర్యావరణంపై మాస్టర్ ప్లాన్ మ్యాప్‌లు తయారు చేశామని అన్నారు. ఏ సంస్థలోనూ లేని విధంగా 96 మంది ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు వలె సిపిఎస్ ద్వారా 4.96 కోట్లు గ్రాట్యూటీని అందించామని అన్నారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర కార్యాలయానికి సీలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగర కాంగ్రెస్ కార్యాలయానికి జివిఎంసి అధికారులు శుక్రవారం సీలు వేశారు. జగదాంబ థియేటర్‌కు సమీపంలో ఎల్లమ్మతోటలో గల నగర కాంగ్రెస్ కార్యాలయానికి చెందిన ఆస్తిపన్ను బకాయి చాలాకాలంగా చెల్లించలేదు. పలుమార్లు అధికారులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ బకాయి పన్ను చెల్లించలేదు. దాదాపు రూ.25 లక్షల వరకు బకాయి ఉండడంతో నోటీసు అంటించి శుక్రవారం ఉదయం కార్యాలయానికి సీలు వేశారు. విషయం తెలియడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయమై నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవిందరాజును సంప్రదించగా రాజకీయ పార్టీల కార్యాలయాలకు ఆస్తి పన్ను చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. అధికారులు తొందరపడడానికి కారణం జివిఎంసి మేయర్ హరి వెంకట కుమారి భర్త గొలగాని శ్రీనివాసరావు కారణమని ఆయన ఆరోపించారు.

3 నుంచి జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి- కలెక్టరేట్ : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్‌మీట్‌ను ఈనెల3 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ, విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సౌజన్యంతో 3 నుంచి టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, షటిల్, క్యారమ్స్ వంటి ఇండోర్ స్పోర్ట్స్, 5 నుంచి 12 వరకు 11 జట్లు పాల్గొనే మెగా క్రికెట్ సంబరం పోర్ట్ మైదానాల్లోనే జరుగుతాయన్నారు.

ఎపి పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

ఎపి పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ-2023ను ఎపి ఇపిడిసిఎల్ సిఎమ్‌డి కె.సంతోషరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభలో డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డాక్టర్ ఎవివి.సూర్య ప్రతాప్, డి.చంద్రం, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వివి.మహేశ్వరరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి. శేషారెడ్డి, ముఖ్య సలహాదారు ఎ.సుబ్బారావు డైరీ కమిటీ ఛైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న సంతోష్‌రావు

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పోరాటం ఉధృతం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకానికి సిద్ధపడ్డ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాలపై ప్రస్తుతం నిర్వహిస్తున్న పోరాటాన్ని, ప్రజల అండదండలతో ప్రజా ఉద్యమంగా నిర్మిస్తామని విశాఖ మోటారు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 638వ రోజుకు చేరాయి. దీక్షల్లో మోటారు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు, ప్రజాతంత్ర శక్తులు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. దీక్షల్లో టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.వినోద్, పి.వెంకటరావు, రమణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తోపుడుబండ్ల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేర్ మెంటల్ హాస్పిటల్ జంక్షన్ వద్ద తోపుడుబండ్లను జివిఎంసి 21వ వార్డు సచివాలయం సిబ్బంది తొలగించిన నేపథ్యంలో సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. 15-20 సంవత్సరాల నుంచి తోపుడు బండ్ల ద్వారా చిల్లర వర్తకం చేసుకుంటున్న వారిని అక్రమంగా తొలగించడం సరికాదని, ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటున్నా వీరిని తొలగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయని సంఘం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు అన్నారు. కార్యక్రమంలో ఎ.సింహాచలం, దల్లీ రవికుమార్, ఎ.అప్పారావు పాల్గొన్నారు

జనాలను చూస్తే జగన్‌కు భయం

ప్రజాశక్తి- కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలను చూస్తే భయమని టిడిపి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ శంకుస్థాపన కోసం ముఖ్యమంత్రి వస్తే, ముందురోజు రాత్రే ఆ ప్రాంతంలోని టిడిపి, సిపిఎం, సిపిఐ నేతలు, కార్యకర్తలు వందలాది మందిని పోలీసులు ముందుగా అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించడంపై మండిపడ్డారు

- ట్రైలరింగ్, జ్యూట్ సంచుల తయారీపై ఉచిత శిక్షణ
- స్వయం ఉపాధికి రుణాలు అందజేత
- 84 గ్రామాలు, 5వేల మంది సభ్యులకు లబ్ధి

'సాగర వికాస'తో మహిళల్లో ఆర్థిక స్వావలంబన



టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు

ప్రజాశక్తి -భీమునిపట్నం: సహకార చట్టం మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానిక బ్యాంకు కాలనీలో 2002 లో ప్రారంభించిన సాగర వికాస సహకార పొదుపు సంఘం నేడు అటు జివిఎంసి నాలుగు వార్డులు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పరిధిలో సుమారు 84 గ్రామాల్లో కార్యకలాపాలు విస్తరించింది. సుమారు 500 మంది మహిళా సభ్యులతో ప్రారంభమైన సంఘం, నేడు దాదాపు వెయ్యి గ్రూపులు, 5 వేల మంది సభ్యులతో విస్తరించింది. మహిళల ఆర్థిక స్వావలంభనకు చేదోడుగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీపై ఉచిత శిక్షణ

సంఘం ప్రారంభం తొలినాళ్లలో ఆసక్తి గల, స్వయంసమద్ధి సాధించాలనే పట్టుదల ఉన్న ఎంతో మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ సంచుల తయారీలో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణతో పాటు ఆర్థిక చేయూత ఇస్తూ, మహిళలు ఆర్థికంగా స్వయం సమద్ధి సాధించే దిశగా సంఘం నిర్విరామ కషి ప్రశంసనీయం. పొదుపు ప్రాధాన్యతను తెలియజేస్తూ విస్తృత ప్రచారం, అవగాహన కల్పించారు.

మైక్రో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా....

మైక్రో ఫైనాన్స్ సంస్థలు, బడా వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా ఎక్కువ మంది సామాన్య, మధ్య తరగతి మహిళలు సంఘంలో సభ్యులుగా చేరి, ఒక్కో సభ్యురాలు నెలకు రూ.50 నుంచి రూ.500 వరకు పొదుపు చేస్తున్నారు. పండ్లు, కూరగాయలు, చేపలు తదితర వ్యాపారాలు చేసుకునేందుకు సాగర వికాస సహకార పొదుపు సంఘం సభ్య మహిళలకు రుణ సాయం అందిస్తుంది. సభ్యులే ఈ సంఘంలో డైరెక్టర్లుగా ఉండడం సంఘ పారదర్శకతకు నిదర్శనమనే చెప్పాలి.

మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నా..



సంఘంలో చేరి పదేళ్లుగా పొదుపు చేస్తున్నాను. టైలరింగ్‌లో శిక్షణ తీసుకొని, సొంత కాళ్లపై నిలబడుతున్నాను. కుటుంబ సభ్యులకు అండగా ఉంటున్నాను. మరో ఇద్దరు మహిళలకు ఉపాధి అందిస్తున్నా. పొదుపు చేసిన మొత్తం నుంచి రూ 10 వేలు నుంచి రూ.లక్ష వరకు సంఘం రుణం ఇస్తుంది.

మల్లేటి నూకరత్నం,
టైలర్, బ్యాంక్ కాలనీ, భీమిలి

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి



పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మృతుని కుటుంబీకులు

ప్రజాశక్తి - ఆరిలోవ : పాత డెయిరీఫారం వద్ద జాతీయరహదారిపై గురువారం మినీ బస్ ఢీకొనడంతో మృతి చెందిన బైకిస్ట్, మధురవాడ, మిథిలాపురి కాలనీ వాసి పాపారావు (24) కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆరిలోవ పోలీస్‌స్టేషన్ వద్ద మృతుని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు, మృతుని కుటుంబీకుల తరపున ఆందోళనకు వచ్చిన వారి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అంతలో పోలీస్టేషన్‌కు వచ్చిన సిఐ ఇమ్మాన్యుయేల్ రాజు ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసామని, దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేస్తామని నచ్చచెప్పి పంపించేసారు.

వికలాంగులకు శారదా పీఠం సేవలు

ప్రజాశక్తి- పెందుర్తి :97వ వార్డు చినముషిడివాడలోని పోర్టు కల్యాణమండపంలో వికలాంగులకు నిర్వహించిన వైద్యశిబిరాన్ని శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర స్వామి శుక్రవారం ప్రారంభించారు. సాధనిక భవిత స్కూల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గురుదేవా ఛారిటబుల్ ట్రస్టుతో కలిసి ఉచితంగా పోలియో కాలిపర్స్‌ను పంపిణి చేశారు. వికలాంగులకు పోషక విలువలతో కూడిన మందులను పంపిణీ చేశారు. వికలాంగుల కృత్రిమ అవయవాల పంపిణీకి ఫిజియోథెరపిస్టుల పర్యవేక్షణలో కొలతలు తీసుకున్నారు.విశాఖ జిల్లా పరిధిలోని చినగదిలి, భీమిలి, ఆనందపురం, పద్మనాభం, పెదగంట్యాడ, గాజువాక, పెందుర్తి, విశాఖ అర్బన్ ప్రాంతాల్లోని భవిత కేంద్రాల్లోని వికలాంగులకు శారదా పీఠం సేవలు అందనున్నాయని తెలిపారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో 'గ్రీన్ డే'

ప్రజాశక్తి- గాజువాక : చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో గ్రీన్ డే నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ పి.భాస్కరరావు ఆకుపచ్చ రంగు విశిష్టతను వివరించారు. విజయ, వరలక్ష్మి, రాణి, ఇతర టీచర్ల ఆధ్వర్యంలో 1,2 తరగతుల విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి, ఆకు పచ్చని వస్తువులైన పండ్లు, కూరగాయలు, చెట్లు, ఆకుపచ్చ సిరా, ట్రాఫిక్‌లో గ్రీన్ సింబల్ వంటి వాటిని ప్రదర్శించి, వాటిపై పాటలు పాడారు. 9వతరగతి విద్యార్థులు గ్రీనరీ ప్రాముఖ్యతను వివరించారు.

విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బోధన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని సింగనబంద పంచాయతీ మద్దిలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్థానిక యువకుడు మద్దిల గురునాథ్ కొంతకాలంగా ఉచితంగానే స్పోకెన్ ఇంగ్లీష్ బోధిస్తున్నట్లు హెచ్‌ఎం రమేష్ తెలిపారు. సేవా దక్పథంతో స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న గురునాథ్‌ను ఉప సర్పంచ్ మద్దిల వెంకటరమణ, హెచ్‌ఎం రమేష్, ఎస్‌ఎంసి చైర్మన్ దేవి, ఉపాధ్యాయులు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. చదువుకున్న యువకులు ఇలా విద్యాబోధనకు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ఎసిపి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు హెచ్‌బి కాలనీ రోడ్‌లో రైతు బజారు, తహశీల్దార్ కార్యాలయం, సత్యం జంక్షన్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించినట్లు టిపిఎస్ తేజ తెలిపారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, తోపుడు బళ్ల వ్యాపారాలు చేస్తుండడంతో రోడ్డుపైకి వచ్చిన బళ్ల వలన ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ఆక్రమణలను తొలగించినట్లు తెలిపారు. సచివాలయ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్రమణలను తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

పోటీ పరీక్షల అభ్యర్థులకు చేయూత

ప్రజాశక్తి-సీతమ్మధార : తెలంగాణలో సివిల్స్, ఇతర పోటీపరీక్షలకు సన్నద్ధమౌతున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి నిరుద్యోగులకు అక్కడి టిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని ఆ రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.శుక్రవారం. విశాఖ వచ్చిన సందర్భంగా అంబేద్కర్ భవన్‌ను సందర్శించారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీకి రూ.లక్ష విరాళం అందజేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ బొడ్డు కల్యాణరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణలో సివిల్ సర్వీస్ అభ్యర్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, పోటీపరీక్షలకు సన్నద్ధమౌతున్న వారికి ఫీజులు అందజేస్తున్నామన్నారు. తెలంగాణలో దళితులకు భూములు, అంబేద్కర్ భవనాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు కార్యదర్శి జెవి ప్రభాకర్, కోశాధికారి సత్యనారాయణ. రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు బైపా అరుణకుమార్, ప్రముఖ న్యాయవాది ఐఎం అహ్మద్ , సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అర్జున పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- సీతమ్మధార : విశాఖ పౌర గ్రంథాలయంలో ఉద్యోగార్థులు, కళాశాల విద్యార్థులకు వర్తమాన జాతీయ అంతర్జాతీయ విషయాలు. జాతీయోద్యమం, విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక, రాజకీయ, భౌగోళిక విషయాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు 70 మంది 9 బృందాలుగా పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్‌గా గ్రంథాలయ సహ కార్యదర్శి, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ డివి.సూర్యారావు వ్యవహారించారు.విజేతలకు పుస్తకాలు అందజేశారు.

ఉచిత బస్ పాసులకు 110 దరఖాస్తులు

ప్రజాశక్తి -అనందపురం: ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వికలాంగులకు ఉచిత బస్‌పాస్, రైల్వే కన్సెషన్ పాస్‌ల జారీకి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఆర్‌టిసి, రైల్వే అధికారులు పాల్గొని వికలాంగుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉచిత బస్‌పాస్‌లకు 110, రైల్వే కన్సెషన్ పాస్‌లకు 90 దరఖాస్తులు వచ్చాయి. వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామినాయుడు, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు కొత్తలంక దేవుడు ఆధ్వర్యంలో భీమిలి శ్రీ కళిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆర్థిక సహకారంతో నిర్వహించిన శిబిరంలో మద్దిలపాలెం ఆర్‌టిసి డిపో సిబ్బంది కెఎస్‌ఎన్.మూర్తి, పిహెచ్‌సి వైద్యాధికాఇ డాక్టర్ షహనాజీ సాజియా, వికలాంగుల సంఘం ప్రతినిధులు బోద రాంబాబు, ఎర్ర దేముడు, అప్పలకొండ, సాడి హిమజ పాల్గొన్నారు.

'యువగళం' పాదయాత్రను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజుబాబు, ఇతర టిడిపి నేతలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర యువగళం వాల్‌పోస్టర్‌ను శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, ఇతర నేతలతో కలిసి ఆవిష్కరించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు 400రోజులపాటు నాలుగు వేల కిలోమీటర్ల యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, రాష్ట్ర కార్యదర్శి నూకరాజు, పార్టీ మండల అధ్యక్షులు డిఎఎన్ రాజు, మాజీ జెడ్‌పిటిసి సరగడం అప్పారావు, సి సాధికారత, టిడిపి రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ వానపల్లి సత్య, 2,4 వార్డుల అధ్యక్షులు బడిగింటి నీలకంఠం, పాసి నరసింగరావు, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, అధిక సంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా చిన బజారు జంక్షన్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంగారు, వెండి ఆభరణాల బహూకరణ

ప్రజాశక్తి -మధురవాడ : విశాఖ నగరానికి చెందిన వ్యాపారవేత్త శేషు మస్తాన్‌రావు శుక్రవారం రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.20 లక్షలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలను వితరణగా అందజేశారు.ఇందులో అమ్మవారికి బంగారు మంగళ సూత్రాలు, స్వామికి 25 కిలోల వెండితో చేయించిన పాదాలు, కిరీటం, శంఖుచక్రాలు ఉన్నాయి. కార్యక్రమంలో ఆలయ ఎఇఒ రమేష్, సూపరింటెండెంట్ రాజు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మజ్జిపేట విద్యార్థులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా మండలంలోని మజ్జిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రపోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఉషారాణి, పిఇటి కైలాస్‌రెడ్డి తెలిపారు. త్రో బాల్‌లో 9వ తరగతి విద్యార్థి టి.గోపాలరావు, కబడ్డీ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్,గౌరీశంకర్, ఖోఖోలో 10వ తరగతి విద్యార్థిని అలేఖ్య ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు, సర్పంచ్ మజ్జి సూరినాయుడు, ఎంపిటిసి ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

'విశాఖ' ఇంజినీరింగ్ విద్యార్థులకు ఓరియంటేషన్

ప్రజాశక్తి- వేపగుంట : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎయు కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కిషోర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రథమ సంవత్సరంలోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా చదవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్, పట్నాయక్ ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -ఆనందపురం: నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, భీమిలి బ్లాక్ ఆధ్వర్యంలో పొడుగుపాలెంలో జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయ యువ వాలంటీర్ లొడగల అచ్చిబాబు, టి. శంకర్ సారథ్యంలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, లాంగ్‌జంప్ తదితరపోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో బోయిపాలెం విజేతగా నిలవగా, పొడుగుపాలెం జట్టు రన్నరప్‌గా నిలిచింది. కబడ్డీ పోటీల్లో చందక 'ఎ,బి' జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచాయి. లాంగ్ జంప్‌లో బంటుబిల్లి జగదీశ్ ప్రథమ, వరహ నరసింహ ద్వితీయ, బంటుపల్లి వంశీ తతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి గొర్రెల ఉమామహేశ్వరరావు బహమతులు అందజేశారు. కార్యక్రమంలో చక్రవర్తి, లీలాప్రసాద్, తారకేష్, బంగారాజు, వంశీ, ప్రభు, జగదీష్, అనూప్, నాగరాజు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో తల్లి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- గాజువాక : అనాథ, వృద్ధాశ్రమాల్లో కన్నతల్లి జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న పెన్మెత్స ఆదినారాయణరాజును పలువురు అభినందించారు. భీమవరం జిల్లా, అత్తిలి మండలం ఈడూరు గ్రామానికి చెందిన ఆదినారాయణరాజు, తన తల్లి పెన్మెత్స రాజేశ్వరమ్మ 90 వసంతాలు పూర్తి చేసుకొని 91వ ఏట అడుగు పెడుతున్న సందర్భంగా నల్లి బాబురావు ట్రస్ట్‌లో పిల్లలతోపాటు నిస్సి హోంలో పిల్లలకు అల్పాహారం, పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. వడ్లపూడి భవిత పాఠశాలకు ఎల్‌ఇడి టీవీ వితరణ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎస్‌కెఎల్ రావు, డైరెక్టర్ దాసరి బుజ్జి, వలరౌతు వెంకటరమణ, కర్రి నాయుడు, బంగారు నాయుడు, కోయిలాడ శ్రీనివాసరావు, పెన్మత్స కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మోసకారి జగన్‌కు ఓటుతో గుణపాఠం

'ఇదేం ఖర్మ' నిరసనలో రాజబాబు


ఇదేం ఖర్మ నిరసన ర్యాలీలో టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- మధురవాడ: ప్రజలను మోసం చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని, మోసగించిన జగన్‌కు రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు అన్నారు. శుక్రవారం ఏడవ వార్డు స్వతంత్రనగర్‌కాలనీలో కార్పొరేటర్ పిల్ల మంగతో కలిసి 'ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి', రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. జగన్ పాలనలో ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా ఆసక్తి చూపుతున్నారన్నారు. టిడిపి నేతలు పిల్లా వెంకటరావు, పి.కృష్ణమోహన్, మొల్లి లక్ష్మణరావు, జనరల్ సెక్రెటరీ కానూరి అచ్యుతరావు, పోతిన సోముపాత్రుడు, నాగోతి సూర్య ప్రకాశరావు, మామిడి దుర్గారావు పాల్గొన్నారు.

పలుచోట్ల క్యాలెండర్ల ఆవిష్కరణ

ఆనందపురంలో యుటిఎఫ్ ఆధ్వర్యాన


యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి -ఆనందపురం : యుటిఎఫ్ ఆనందపురం మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలతోపాటు పదో తరగతి టెస్ట్‌పేపర్లను ఎంపిపి మజ్జి శారదా ప్రియాంక శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మజ్జి వెంకటరావు, యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, కోశాధికారి టిఆర్ అంబేద్కర్, మండలశాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు బిఎన్‌వి కిరణ్‌కుమార్, కెవి.రామసత్యనారాయణ, పి దేవానందరాజ్, వై.అప్పారావు, మరిడయ్య, ఎం రాంజీ పాల్గొన్నారు

గాజువాకలో సిఐటియు ఆధ్వర్యాన...


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నేత ప్రకాశ్ ,తదితరులు

ప్రజాశక్తి- గాజువాక : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకూ కొత్త సంవత్సరంలోనూ పోరాటాలను కొనసాగిస్తామని సిఐటియు కార్యదర్శి ప్రకాశ్ స్పష్టం చేశారు. శుక్రవారం గాజువాకలో సిఐటియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ, పాత సంవత్సరంలో ఉద్యమ అనుభవాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక హక్కుల సాగనకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కె.విజయకుమార్, ఎస్.జగన్నాధరావు, కె.నారపరెడ్డి, కె.పవన్‌కుమార్, ఎస్.అప్పారావు, పి శివారం, జి.రాంబాబు, ఎస్ వెంకటరావు, ఎం నర్సింగరావు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ ఆధ్వర్యాన..


ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్‌క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్టీల్ సిఎండి

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిఎండి అతుల్‌భట్ శుక్రవారం ఆవిష్కరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో కుర్చు చేసి, మూడు నెలల్లో అసోసియేషన్ చేపట్టిన వివిధ కార్యక్రమాల దృశ్యాలతో క్యాలెండర్ ముద్రించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొండా తౌడన్న, జనరల్ సెక్రెటరీ, బయ్యే మల్లయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్‌వి రమణారావు, ఎస్ మోహన్‌బాబు, పుల్లారావు, గణేష్, అప్పారావు, ఫణీంద్రబాబు, వేణుగోపాలరావు, బిడి నాయక్, పైడి కొండలరావు, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కెకె.రాజు

ప్రజాశక్తి -కంచరపాలెం : ప్రతిగడపకూ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు అన్నారు. శుక్రవారం 55వ వార్డు కార్పొరేటర్ శశికళ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు.

సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని పరిష్కరించాలని అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో 42 వార్డు కార్పొరేట్ ఆళ్ల లీలావతిశ్రీనివాస్, డైరెక్టర్ రాయుడు శ్రీను, యన్. రవికుమార్, సకలాబత్తుల ప్రసాద్, రత్నాకర్, దుప్పలపూడి శ్రీను,పైడి రమణ, గంగ మహేష్, యరంశెట్టి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారావు, లక్ష్మి, వరలక్ష్మి, సురేష్, జామి దాస్, జె.శ్రీనివాసరెడ్డి, ఎండి.గౌస్, ఆళ్ళ గోపి, సంతోష్, పరదేశి రెడ్డి, సీనియర్ నాయకులు హరి పట్నాయక్, కెవి బాబా, షేక్ బాబ్జి, తిరుమలరావు, గాలి ప్రసాద్, సీపాన రాము, గోపి, సమెట్ల వెంకటేష్, నాయుడు, దుర్గ పాల్గొన్నారు.

పొడిబారిన కళ్లకు సకాలంలో చికిత్స అవసరం


డాక్టర్ శిల్పాతరణి

ప్రజాశక్తి - ఆరిలోవ : పొడి కన్ను వ్యాధి కేవలం రోగి చూపును ప్రభావితం చేయడమే కాకుండా, వారి జీవన నాణ్యతను, పనికి ఆటంకం కలిగిస్తుందని ప్రముఖ ఆప్తమాలజిస్టు డాక్టర్ శిల్పాతరణి అన్నారు. చలికాలంలో కళ్లపొడిబారడం సాధారణమని, మొబైల్, కంప్యూటర్ స్క్రీన్లను సుదీర్ఘకాలం చూడడం, తీవ్రమైన కంటికి దగ్గరి పని కార్యకలాపాలు, కీళ్లనొప్పులకు కారణమయ్యే శారీరక రోగాలు, కొన్ని వ్యాధులకు వాడిన ఔషధాల కారణంగా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. సకాలంలో గుర్తించి చికిత్స అందించడం అత్యవసరమన్నారు. నగరంలోని ఎల్‌వి. ప్రసాద్ వైద్యవిజ్ఞాన సంస్థ, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో పొడి కళ్ల వ్యాధి చికిత్సకు విస్తృత శ్రేణి అత్యాధునిక రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్యం, శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ


దాకమర్రిలో ట్యాబులు పంపిణీలో ఎంపిపి వాసురాజు


ఆరిలోవలో ట్యాబ్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని అమనాం, మజ్జిపేట, దాకమర్రి, తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఎంపిపి దంతులూరి వెంకట శివసూర్య నారాయణరాజు ట్యాబ్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు దంతులూరి ఉమాదేవి, మజ్జి సూరినాయుడు, చెల్లూరి పైడప్పడు, సిరిగుడి సంతోషి, మజ్జి శ్రీనివాసరావు, చెల్లూరి నగేష్‌బాబు, యు ఆదిలక్ష్మి, మాజీ సర్పంచ్ దుంపల నాగమణి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరిలోవ : శ్రీకృష్ణాపురంలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ట్యాబ్‌లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్, వార్డు వైసిపి అధ్యక్షుడు కెల్ల సత్యనారాయణ, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, పిల్లి వీర్రాజు, వెంకటరెడ్డి, పాండ్రింకి శ్రీను, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కాకర గోవిందు, బాబూరావు పాల్గొన్నారు.

ములగాడ : 40వ వార్డు సింధియా న్యూకాలనీ జివిఎంసి హైస్కూల్‌లో 68మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు స్థానికవార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్,ఉపాధ్యాయులు, స్కూల్ పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, వైసిపి నేతలు బాలకృష్ణ, గోపాలకృష్ణ, త్రినాధ్ పాల్గొన్నారు.


ములగాడలో ట్యాబులుపంపిణీ చేస్తున్న కార్పొరేటర్

పింఛన్ల రద్దుకు నోటీసులు దుర్మార్గం

ప్రజాశక్తి- మధురవాడ : కుంటిసాకులు చూపిస్తూ వందల సంఖ్యలో పింఛన్లు రద్దు చేయడం దుర్మార్గమని భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల అన్నారు. శుక్రవారం ఎండాడలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వృద్ధులు, వితంతు, వికలాంగ లబ్దిదారులకు పింఛన్లను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు నోటీసులు అందజేశారని, కొత్త సంవత్సరంలో అదనంగా రూ.250 పింఛను వస్తుందని ఆనందంలో ఉన్న లబ్దిదారుల ఆశలపై నీళులు చల్లడం సరికాదన్నారు. దీనిపై శనివారం జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద జనసేన ఆధ్వర్యాన ఆందోళన చేపట్టి వినతిపత్రం అందజేస్తామన్నారు. పింఛనుదారులతోపాటు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు హాజరు కావాలని కోరారు.

రిటైర్డు కార్మికుడు ప్రసాద్‌కు ఘన సత్కారం


ప్రసాద్‌ను సత్కరిస్తున్న హెచ్‌పిసిఎల్ అధికారులు, ఉద్యోగులు

ప్రజాశక్తి -ములగాడ : హెచ్‌పిసిఎల్‌ఎస్ కార్మికుడిగా విధులు నిర్వర్తించి, శుక్రవారం ఉద్యోగ విరమణ చేస్తున్న జివిడి ప్రసాద్‌ను హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంస్థ అధికారులు హెచ్‌ఆర్ విభాగంలో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరమణ చేసిన రోజునే సంస్థ ద్వారా రావాల్సిన గ్రాట్యుటీ చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పీరు ప్రభాకరరావు, జాన్, సభ్యులు ఎన్‌వి. రమణ, కార్యదర్శి వై.అప్పలరాజు, ఉపాధ్యక్షులు బి.చెన్నారావు, కోశాధికారి వైఎ భాస్కర రావు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, కార్మికులు వెంకటేశ్వర రావు, పి. అప్పారావు బాపునాయుడు, బంగారయ్య, రామకృష్ణ, రమణబాబు తోటి కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన


మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ సింహాచలం

ప్రజాశక్తి -గాజువాక : పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యమని జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం అన్నారు. శుక్రవారం 'పరిసరాల శుభ్రత పాటిద్దాం ఆరోగ్యం కాపాడుకుందాం' అనే అంశంపై సుందరయ్య కాలనీలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఒ డాక్టర్ కిరణ్, స్కూల్ ప్రిన్సిపల్ ఎస్‌వికె. పరుశురాం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

కందుకూరు మృతులకు టిడిపి అండ


కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -ములగాడ : కందుకూరు దుర్ఘటనలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని ఆ పార్టీ నేత కోరిబిల్లి రాము అన్నారు. శుక్రవారం కందుకూరు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ 62వ వార్డు ప్రకాష్‌నగర్, ఏడుగుళ్ల వద్ద టిడిపి కార్యాలయం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కొద్దిసేపు మౌనం పాటించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు రాజమణి, కామరాజు, దుర్గారావు, ఆటో నర్సింగ్ శ్రీను, కైలాస్, కోట కృష్ణ, 61వ వార్డు ప్రధాన కార్యదర్శి జయశంకర్ పాల్గొన్నారు.

నేవీ నిర్వాసితుల సమస్యలపై సిఎంకు వినతి

ప్రజాశక్తి-రాంబిల్లి

ఎన్ఎఓబి నిర్వాసితుల సమస్యలపై అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి శుక్రవారం నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు ఎనిమిది గ్రామాల నిర్వాసిత పెద్దలను తీసుకొని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యాన ముఖ్యమంత్రిని కలిశారు. ఏళ్ల తరబడి తమ సమస్యలు పరిష్కారం కాలేదని, దీనిపై రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నామని, తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనికి ఆయన స్పందించి రాష్ట్ర సచివాలయం స్పెషలాఫీసర్ విజయానంద్, రాష్ట్ర మత్స్యకార డైరెక్టర్ కన్నబాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టికి ఆదేశాలు జారీ చేశారని, నేవీ నిర్వాసిత సమస్యల పరిష్కారానికి వెంటనే కార్యాచరణ చేపట్టారని ఆదేశించారని నిర్వాసిత పెద్దలు చెప్పారు.



ముఖ్యమంత్రికి సమస్యను వివరిస్తున్న నేవీ నిర్వాసిత పెద్దలు

61వ రోజు కొనసాగిన ఆందోళన

నావల్ బేస్ నిర్వాసితులు నేవీ మెయిన్ గేట్ వద్ద చేపట్టిన ఆందోళన శుక్రవారం నాటికి 61వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చోడిపల్లి గంగరాజు మాట్లాడుతూ నేవీ నిర్వాసితుల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం లేదని విమర్శించారు. నేవల్ బేస్ నిర్మాణం వల్ల 8 గ్రామాల ప్రజలు తమ జీవనోపాధి కోల్పోయారని, నిర్వాసితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి జిల్లా అధికారి యంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. నిర్వాసిత పెద్దలు, అఖిలపక్ష నాయకులతో, జిల్లా అధికార యంత్రాంగం అనేకసార్లు చర్చలు జరిపిన సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. నేవీ నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



కోచ్ సత్యనారాయణతో పతకాలు సాధించిన క్రీడాకారులు

తైక్వాండోలో యలమంచిలి క్రీడాకారుల ప్రతిభ

3 బంగారు, ఒక రజితం, ఒక కాంస్య పతకాలు కైవసం

ప్రజాశక్తి- యలమంచిలి రూరల్

కడప జిల్లా కోడూరులో ఈ నెల 28న జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 తైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు మూడు బంగారు పతకాలు, ఒక రజితం, ఒక కాంస్య పతకం సాధించినట్లు తైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన యలమంచిలికి చెందిన ఎల్.హరిరి, ఆర్.పల్లవి, ఉండా జయశ్రీ బంగారు పతకాలు సాధించగా, టి.శ్వేత రజితం, ఉండా మౌనిక కాంస్య పతకాలు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విజేతలను ఎంపిపి బొద్దపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కళాశాల అధ్యాపకులు అభినందించారు.



మాట్లాడుతున్న రూపవతి

ఇంటర్‌లో.. శత శాతం ఉత్తీర్ణత లక్ష్యం

ప్రజాశక్తి - కశింకోట

జిల్లాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గ్రూప్ లాంగ్వేజెస్ అధ్యాపకులు 77 మందికి మండలంలోని తాళ్లపాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఓరియంటేషన్ శిక్షణ శుక్రవారం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలపై ఈ శిక్షణ నిర్వహించారు. విశాఖపట్నం అనకాపల్లి జిల్లాల సమన్వయ అధికారి రూపవతి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో జరిగే ఇంటర్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సబ్జెక్ట వారీగా బృందాలుగా ఏర్పడి మినిమం స్టడీ మెటీరియల్ తయారు చేశారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి మిగతా విద్యార్థులతో సమానంగా ఫలితాలు సాధించే పద్ధతులపై అనుభవజ్ఞులైన వారితో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కళాశాలలో అటల్ థింకరింగ్ ల్యాబ్ ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులు పనితీరు మెస్ డార్మెంటరీ అన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాముునాయుడుకు ఘన సన్మానం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పి.భీమవరం సర్పంచ్ పినపోలు రాముునాయుడును శుక్రవారం పలు గ్రామాల సర్పంచులు, పి.భీమవరం, గొన్నవానిపాలెం గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాముునాయుడు మాట్లాడుతూ తనను రెండోసారి సర్పంచ్‌గా గెలిపించినందువల్లే రాష్ట్రస్థాయిలో అవకాశం కలిగిందని తెలిపారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధితో పాటు రాష్ట్రస్థాయిలో గ్రామ సర్పంచుల విధులు, హక్కుల కోసం పోరాటం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డం నూకరాజు, చేబోలు రమణ, కొన్నెంపూడి సర్పంచ్ ఆది సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆది సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



రాముునాయుడును సత్కరిస్తున్న దృశ్యం

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఓ లింగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ముద్రించిన 2023 క్యాలెండర్, డైరీలను జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర్ రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్నాపత్రం, టెస్ట్ పేపర్లు తయారు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వత్సవాయి శ్రీలక్ష్మి, గొంది చిన్నబ్బాయి, కోశాధికారి జోగా రాజేష్, అనకాపల్లి మండల ప్రధాన కార్యదర్శి దేముడు నాయుడు, అచ్యుతాపురం అధ్యక్షులు రవి, సీనియర్ నాయకులు జీకేఆర్ స్వామి, అలివేలు, సలీం, తేజ, వర్ధన తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతికి చిరునామా ఎపి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

రాష్ట్రంలో గత ప్రభుత్వాలేవీ పట్టించుకోని పారిశ్రామిక రంగానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చిందని, తద్వారా పారిశ్రామిక ప్రగతికి ఎపి చిరునామాగా మారిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులతో 21 భారీ, అతి భారీ పరిశ్రమలు తీసుకువచ్చామని, తద్వారా 60 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్యానల్స్ పరిశ్రమకు వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలను చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని, భారీ పరిశ్రమలు, ఐటి, హ్యాండ్లూమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఆదిత్య బిర్లా, లక్ష్మీ మిట్టల్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 3, 4 తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నామని తెలిపారు. త్వరలో 11 వేల ఎకరాలలో రూ.8500 కోట్ల పెట్టుబడులతో కడప స్టీల్‌ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ప్రారంభమవుతుందని వెల్లడించారు. కొప్పర్తి, తిరుపతి, నెల్లూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. లాజిస్టిక్స్, టెక్స్‌టైల్స్ ఎగుమతులకు సంబంధించిన మరొక పాలసీని కూడా తీసుకురానున్నామన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో టైలర్ మేడ్ పాలసీ కింద రూ.15 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని, తద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

మంత్రి, ఎంపీ అనకాపల్లి ద్రోహులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లిలో ఏర్పాటు చేయాల్సిన వైద్య కళాశాలను వేరే ప్రాంతానికి తరలించడం ద్వారా రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ సత్యవతి, ప్రభుత్వ పెద్దలు అనకాపల్లి ద్రోహులుగా మారారని సిపిఐ జోనల్ సమితి కార్యదర్శి వైఎన్.భద్రం విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లిలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా నియోజకవర్గ వెలుపల భూసేకరణ చేసి కళాశాలను తరలించడం ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదమని పేర్కొన్నారు. దీనివల్ల అనకాపల్లి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, కోరిబిల్లి శంకరరావు, శ్రీరామదాసు అబ్బులు, నాయుడు మల్లికార్జునరావు, ముక్కామల చిన్న పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తునికి పైలా ఆర్థిక సాయం

ప్రజాశక్తి- దేవరాపల్లి

ఊపిరితిత్తుల సమస్యతో రెండేళ్లగా మంచాన పడి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దేవరాపల్లికి చెందిన శ్రీకాకుళపు దుర్గాప్రసాద్ అనే యువకునికి టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం ఆయన దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఈ మొత్తాన్ని అందజేశారు. వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలించిన పైలా అవసరమైన వైద్యానికి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ తండ్రి సత్యనారాయణ పైలా ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఆదుకొని తన కుమారుడిని కాపాడాలని ఆయన కోరాడు. సాయం చేయదలచిన దాతలు 9966864018, 7732088406 ఫోన్ నెంబర్లకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పైలా యువసేన మండల అధ్యక్షులు గర్రెడ్డి కొండలరావు, నాయకులు గొర్లె దేముళ్ళు, బండారు అప్పలనాయుడు, గవిరెడ్డి దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు

4న శ్రీనివాస కల్యాణం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలో జనవరి 4న పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నామని, ఇందులో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస భక్త బృందం ప్రతినిధులు కోరారు. నిర్వాహకులు మద్దాల కృష్ణ, విల్లూరి పరమేశ్వరరావు, ఆళ్ల సంతోష్ కుమార్, ఎల్లపు సత్యనారాయణ, విల్లూరి పరమేశ్వరరావు, కాండ్రేగుల జయరాం తదితరులు శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనవరి 2న వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం, 3న శ్రీవారి సర్వ దర్శనం, సాయంత్రం స్వామివారి తిరువీధి ఉత్సవం, 4న సర్వదర్శనం, శ్రీనివాస కల్యాణ మహోత్సవం, మంగళ శాసనం, తీర్థ ప్రసాద గోష్టి, స్వామివారి విశేష హారతి, ఏకాంత సేవ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కోన వెంకట సాయి వంశీకృష్ణ దాసం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సుదర్శన సీతారామాచార్యులు వారి వ్యాఖ్యానం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు మద్దాల క్రాంతి కుమార్, మద్దాల వంశీ సాయి కుమార్ 9030988266, 9182592015 నెంబర్లను సంప్రదించాలని కోరారు.


మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

వాలంటీర్లు చిత్తశుద్ధితో సేవలు అందించాలి

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-కె.కోటపాడు

గ్రామ వాలంటీర్లు చిత్తశుద్ధి, అంకిత భావంతో ప్రజలకు సేవలు అందించాలని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశించారు. ఇటీవల నియమితులైన వైసిపి సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు, పార్టీకి మరింత మేలు జరిగే రీతిలో హోదాలు మరిచి కుటుంబ సభ్యుల్లా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వాలంటీర్ తమ పరిధిలోని 50 కుటుంబాలను ఆప్యాయంగా పలకరించాలన్నారు. పార్టీ తరపున కొత్తగా నియమితులైన కన్వీనర్లు త్వరలో నియమితులు కానున్న గృహ సారథులు అంతా వాలంటీర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. పింఛన్లు తీసుకుంటున్న వారిలో అభ్యంతరాలు ఉన్న కొంత మందికి నోటీసులు ఇచ్చామని, ఈ పింఛన్లు తొలగిస్తారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని హితవుపలికారు. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉంటే తప్ప మిగతా వారి పింఛన్లు తొలగించేది లేదని వారికి అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి ఈర్లే అనురాధ, పంచాయితీ కార్యదర్శులు, వైసిపి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

2న వైకుంఠ ఏకాదశి పూజలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని పాటిపల్లి గ్రామంలో ఒంటి కొండపై వెలసిన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జనవరి 2వ తేదీన వైకుంఠ ఏకాదశి పూజలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటల నుండి మూలవిరాట్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహింపబడతాయని, మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల నుండి సేవ గరిడీలు, చిటికెల భజనలు, తప్పెటగుళ్ళు, కోలాటాలు, తీన్మార్ వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో 14 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని మార్టూరు గ్రామంలో క్వారీల అనుమతులు కోరుతూ శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా సాగింది. మెస్సర్స్ రమణ ఎంటర్ప్రైజెస్ సర్వే నెంబర్1లో రెండు హెక్టార్లలో 72,135 క్యూబిక్ మీటర్లు, అదే సర్వే నెంబర్‌లో పి.సతీష్ మూడు హెక్టార్లలో 25,794 క్యూబిక్ మీటర్లు రోడ్డు మెటల్, బిల్డింగ్ స్టోన్ తవ్వకాల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విశాఖ ప్రాంతీయ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. పి.శ్రీనివాస్ సర్వే నెంబర్1లో రెండు క్వారీలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ డిఆర్ఓ వెంకటరమణ, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి, స్థానిక తహశీల్దార్ గంగాధర్ రావు, మైన్స్ అసిస్టెంట్ జియాలజిస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో ఎక్కువమంది క్వారీలకు అనుమతులు ఇవ్వాల్సిందని కోరారు. క్వారీల నుంచి వచ్చే సమస్యలపై కొంతమంది మాట్లాడిన వాస్తవానికి ముందస్తు ప్రణాళికలతో ప్రజాభిప్రాయ సేకరణ జరిగినట్లు పలువురు విమర్శిస్తున్నారు. పర్యావరణ అనుమతులకు క్వారీ యాజమాన్యాలు పంచాయితీ పాలకవర్గానికి, ప్రజలకు లక్షల రూపాయల్లో పంపిణీ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.


ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న డిఆర్ఓ వెంకటరమణ

యథేచ్ఛగా ఆక్రమణలు

- ఆపై అక్రమ నిర్మాణాలు

- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి - యలమంచిలి రూరల్

భూముల ధరలు రోజు రోజుకీ పెరుగుతుండడంతో అదే స్థాయిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. అది గ్రామ కంఠమా? చెరువు భూమా? బంజరు భూమా? అన్న తేడా ఏమీ లేదు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు దానిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.

యలమంచిలి మున్సిపాలిటీ 20వ వార్డు పరిధి పెదపల్లిలో సెంటు రూ.5 లక్షల వరకు పలుకుతోంది. దీంతో గ్రామ కంఠం, చెరువు భూములను యథేచ్ఛగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారు. ఇప్పటికీ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు సాగుతూనే ఉన్నాయి. పెదపల్లిలోని సర్వే నెంబర్ 325లోని 2 ఎకరాల గ్రామ కంఠం భూమి పూర్తిగా ఆక్రమణకు గురైంది. మొదట చిన్నపందిరి వేసి తరువాత రేకుల షెడ్ తరహాలో వేయడం, ఎవరు ప్రశ్నించకపోతే ఇళ్ళు, షాపులు నిర్మించడం చేస్తున్నారు. గ్రామ కంఠంలో 200 ఏళ్ల నాటి చెట్లను తొలగించి, ఆ స్థలంలో ప్రస్తుతం షాపు నిర్మాణం చేస్తున్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే గ్రామంలో అందరూ ఆక్రమణలు చేసిన వారే కదా? అందరివి తొలగించాలని ఎదురుతిరుగుతున్నారు.

అలాగే 285, 286 సర్వే నెంబర్లలో 16 ఎకరాల చెరువు ఉండేది. అది కబ్జాకు గురవుతూ ప్రస్తుతం 6 ఎకరాలకు చేరింది. అంటే 10 ఎకరాల వరకు ఆక్రమణకు గురైంది. గ్రామ కంఠం, చెరువు భూములు ఆక్రమణలపై అధికారులు కన్నెత్తి చూడటం లేదు. వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఈ ఆక్రమణల వెనుక స్థానిక రాజకీయ నాయకుల అండ ఉన్నట్లు తెలుస్తోంది. ఆక్రమణలపై చర్యలు లేకపోవడంతో మరింత మంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, ఇళ్ల లేని పేదలకు స్థలాలు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.


ఇంటి ముందు వేసిన పందిరి

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపడం ఖాయం


ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- దేవరాపల్లి

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని బొయిలకింతాడ గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనలో మృతులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పాక కాసుబాబు, కోమార బాబురావు, పోతల పాత్రునాయుడు, కర్రి నాయుడు, బండారు రామారావు, చింత సాంబమూర్తి, కడియం నాగేశ్వరరావు, రాయపురెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపికి రోజులు దగ్గర పడ్డాయి

మునగపాక రూరల్ : వైసిపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని తెలుగు రైతు నాయకులు దాడి ముసిలినాయుడు అన్నారు. స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం రాత్రి టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులను పాతాళానికి తొక్కుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాడి శివ, పెంటకోట విజయ్, ప్రసాద్, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి గోవిందు, డొక్కా నాగభూషణం, విల్లూరి నూక నరసింహారావు, పరశురాం, పాల్గొన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలి : బండారు

సబ్బవరం : వ్యాపారస్తుల నడ్డి విరుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని, లేకుంటే వ్యాపారులందరూ రోడ్డున పడే ప్రమాదం ఉందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం సబ్బవరంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి భరిణికాన సాయినాథరావు, పెందుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోకం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కార్యక్రమంలో బండారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జగన్ ప్రభుత్వం చిరు వ్యాపారం నుండి పెద్ద వ్యాపారాల వరకు అందరిపైనా అధిక పన్ను భారాలు మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి రవికుమార్, బండారు అప్పలనాయుడు, డి.ప్రసాదరావు, మాసవరపు అప్పలనాయుడు, గండి దేముడు, కొటాన అప్పారావు, బొండా సత్యారావు, రేసుపూడి రమణ, పడాల వెంకట రమణ, పల్లా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, దొడ్డి సూర్య ప్రకాష్, గొర్లి చైతన్య, కరక దేముడు, వియ్యపు చిన్న, ఎం.అక్కుబాబు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న బండారు, టిడిపి నాయకులు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎంటివి రూపొందించిన 2023 కాలెండర్‌ను ప్రముఖ వాణిజ్య వేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. నరసింగరావుపేటలోని ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

3వ రోజుకు వికలాంగుల ధర్నా


ప్రజాశక్తి-అనకాపల్లి

తొలగించిన వికలాంగుల పింఛన్లను ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం మూడో రోజు కొనసాగింది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గన్నెడ్డి రాము, పాతరపల్లి వీరు యాదవ్, మెరుగు నూకరాజు, లెక్కల గోవింద, చల్లారావు, గంజి కనకరాజు, కోరుకొండ నాగరాజు, కాండ్రేగుల నూక అప్పారావు, ఆడారి తులసి, సంతోష్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంధులకు చేయూత

ప్రజాశక్తి- కశింకోట

స్థానిక కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు గ్రామాల్లో విరాళాలు సేకరించి విశాఖపట్నం సంగీత మాధురి బ్లైండ్ పీపుల్ అసోసియేషన్‌కు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో విద్యార్థులు తమ తమ గ్రామాల్లో విరాళాలు వసూలు చేసి వచ్చిన రూ.30వేలు మొత్తాన్ని పాఠశాల కరస్పాండెంట్ విలాసన్ చేతుల మీదుగా విద్యార్థుల సమక్షంలో సంగీత మాధురి బ్లైండ్ పీపుల్ అసోసియేషన్ ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా విలాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ భావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కేంబ్రిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను విమర్శించేందుకే ముఖ్యమంత్రి పర్యటన

ప్రజాశక్తి- అనకాపల్లి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను విమర్శించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన ఏర్పాటు చేశారని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను గాలికొదిలి ప్రతిపక్షాలను విమర్శించేందుకే ఎక్కువ సమయం ముఖ్యమంత్రి కేటాయించారని ఆరోపించారు. గత ఎన్నికల్లో తన హామీలతో ప్రజలను మోసగించినట్లే, మెడికల్ కళాశాల విషయంలో తన అబద్దాలతో ప్రజలను మరోసారి మోసగించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా మెడికల్ కళాశాల ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రారంభమైన పాడేరు మెడికల్ కళాశాల పునాదులకే పరిమితమైందన్నారు. మూతపడ్డ సహకార చక్కెర కర్మాగారాలను తెరిపించి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తామని చెప్పి ఓట్లు దండుకున్న జగన్‌రెడ్డి, ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులను, ప్రజలను, కార్మికులను మోసగించారని గుర్తు చేశారు. తుమ్మపాల ఫ్యాక్టరీ అమ్మకాన్ని నిలుపుదల చేయకుంటే మంత్రి అమర్నాథ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు విల్లూరి రమణ బాబు, మల్ల శివన్నారాయణ, కుప్పిలి జగన్మోహన్, కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి : నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్ -19 బాల, బాలికల హాకీ పోటీలు ఎంతో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన హాకీ క్రీడాకారులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ చేశారు. మూడు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను చేశారు. స్పోర్ట్స్ అథారిటీ అధికారి నగిరెడ్డి సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపిపిలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకుని ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగిరెడ్డి సూర్యారావు మాట్లాడుతూ, నక్కపల్లిలో హాకీ క్రీడాకారులు నిరంతరం సాధన చేయడంతో అనేక మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. హాకీ క్రీడాభివృద్ధికి తన సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. తోట నగేశ్ మాట్లాడుతూ, నక్కపల్లిలో హాకీ అకాడమీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ పద్మ, అనకాపల్లి జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ రాంబాబు, నక్కపల్లి బీఎస్ హాకీ క్లబ్ వ్యవస్థాపకులు బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి తాతాజీ, హైస్కూల్ పీడీ కుందూరురాజు, జాతీయ హాకీ క్రీడాకారులు పీటర్, సీఎస్ రాజు, టీడీపీ నాయకులు కేవీ సత్యనారాయణ, మీగడ సత్తిబాబు, కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హాకీ క్రీడాకారులతో ప్రిన్సిపల్, హెచ్ఎం, చైర్మన్ తదితరులు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్, ఎంపి, ఎమ్మెల్యేలు

ప్రజలకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-రావికమతం: నర్సీపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో రావికమతం మండల కార్యాలయాన్ని అరకు ఎంపీ గొట్టేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా చైర్పర్సన్ సుభద్ర సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాదయాత్రలో చెప్పిన ప్రతి హామీని మేనిఫెస్టోలో పెట్టి 98శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులు చాలా కీలకమైనవి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని వారు తెలిపారు. రెండేళ్ల పాటు కరోనాతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని కొనియాడారు. ఈ పథకాలు ఆ రోజుల్లో చంద్రబాబు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రావికమతం జడ్పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్న బాబు, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు,వైసీపీ నాయకులు పి.మాణిక్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -రావికమతం: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గెంజి మోదినాయుడు ప్రారంభించారు. అనిల్ నీరుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు ఎల్.రాజేష్, హేమ శిరీష, కార్తీక్, లావణ్యలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఎల్.రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులు రాగా 30 మందిని రిఫరల్‌కు రాశారు. వీరిని శనివారం ఉదయం అనిల్ నీరుకొండ హాస్పిటల్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం మాజీ అధ్యక్షులు గెంజి శ్రీనివాసరావు, గెంజి అప్పల నాయుడు, నాగభూషణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పుత్తడిగైరంపేటలో డ్రైనేజీ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం పర్యటనలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరు చేశారు. దీంతో, సర్పంచ్ పత్తి రమణ పర్యవేక్షణలో ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.



పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

విభిన్న ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-రావికమతం: విభిన్న ప్రతిభా వంతులు కూడా ఉన్నత చదువులు చదువుకోవాలని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్.జయలక్ష్మి తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు కూడా అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తారన్నారు.స్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, రావికమతం మండలంలో 8వ తరగతి చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు 17 మంది వివిధ పాఠశాలల్లో చదువుతున్నారని, వీరందరికీ ఉచితంగా ట్యాబులు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాల పిల్లలకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు 10వ తరగతి పరీక్షల్లో ప్రత్యేక సదుపాయాలతో పాటు పరీక్షల్లో మినహాయింపులు కూడా ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను ఇస్తున్న హెచ్ఎం జయలక్ష్మి, మహాలక్ష్మినాయుడు

బిసిల సంక్షేమాన్ని విస్మరించిన వైసిపి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బిసిలను కేవలం ఓటర్లుగానే చూస్తోందని, వారి అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్‌లోని ఓ హోటల్‌లో బిజెపి విశాఖ జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. ముందుగా ప్రధాని మోడీ మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే విజయవాడ, విశాఖ నగరాలలో తమ పార్టీ ఆధ్వర్యంలో బిసి సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. యువకులకు అనేక హామీలు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బిజెపి విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు రాష్ట్రంలోని 13 వేల గ్రామాల్లో పాదయాత్రలు నిర్వహించాలని నిర్ణయించామని, ఇప్పటికే పలు గ్రామాల్లో పాదయాత్రలు జరుగుతున్నాయని అన్నారు. రానున్న కాలంలో బిజెపి, జనసేన కలిసి పని చేస్తాయని, తమ కూటమి అధికారంలోకి వచ్చేలా పాదయాత్రలు ఉంటాయని తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జనవరి 8న ఎపిలో పర్యటిస్తారని చెప్పారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి - ఆనందపురం :

స్థానిక పూల మార్కెట్‌లో ప్లాస్టిక్ సంచుల వాడకంపై శుక్రవారం జివిఎంసి అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. నిషేధం అమల్లో ఉన్నప్పటికీ వ్యాపారస్తుల దగ్గర ప్లాస్టిక్ కవర్లు ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేసి స్వాధీనం చేసుకున్నారు. పూలతో కవర్లను చించి పడేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ నిషేధించాలని, మరోసారి పట్టుబడితే షాప్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా పలువురు వ్యాపారులు స్పందిస్తూ, ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై నిషేధించిన అధికారులు, ముందుగా వాటి తయారీ, అమ్మకాలపై నిఘా పెట్టి నియంత్రించాలని తమ ఆవేదనను వెలిబుచ్చారు.

వేగ నియంత్రణ లైన్లు ఏర్పాటు

ప్రజాశక్తి - ఆనందపురం :

వాహనాల వేగ నియంత్రణ ద్వారా ప్రమాదాలను అరికట్టేందుకు ఆనందపురం పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఆనందపురం కూడలి సమీపంలో పెందుర్తి నుండి తగరపువలస, మార్కెట్ నుండి తగరపువలస వెళ్లే జాతీయరహదారిలో ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం ఆధ్వర్యంలో హైవే సిబ్బంది సహకారంతో వేగనియంత్రణకు రంబుల్ స్ట్రిప్స్, తెలుపు లైన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ఇంజనీర్ పోలి నాయుడు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటలక్ష్మి

కెజిబివిని సందర్శించిన జిసిడిఒ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కస్తూర్బాగాంధీ విద్యాలయంను అనకాపల్లి జిల్లా జిసిడిఒ పి.వెంకటలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యాలయంలో జరుగుతున్న నాడు నేడు పనులను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నా.. లేదో పరిశీలించారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థి స్థాయిలను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. పాఠశాల రికార్డులను, కిచెన్ డార్మెటరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి అధికారి కల్పన, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పేసెస్ విద్యార్థి లక్ష్మణ్ ప్రతిభ

ప్రజాశక్తి-పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విఎస్ఎన్ లక్ష్మణ్ ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా నేషనల్ రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపిక య్యాడు. గుజరాత్‌లో జరిగిన పిఆర్‌డికు 7 రాష్ట్రాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొనగా, వీరిలో ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ముగ్గురు మాత్రమే పరేడ్‌కు ఎంపికైనారు. గతంలో కూడా తమ విద్యార్థులు 9 మంది ఆర్‌డి పెరేడ్ లో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వీర్రాజు తెలిపారు. ఈ విద్యార్థి జనవరి 1నుండి ఫిబ్రవరి 2 వరకు న్యూఢిల్లీలో ఆర్‌డి క్యాంపులో పాల్గొంటాడని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యా సంస్థల అధినేత సిహెచ్ .వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ .విజయ్ ప్రకాష్‌లు అభినందించారు.



స్పందించిన సిఎం జగన్

- బాధిత కుటుంబాలకు అభయం

ప్రజాశక్తి-కొత్తకోట : రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన రక్త హీనతతో బాధపడుతున్న పదో తరగతి విద్యార్థి గ(తె)డ్డి నీరజ్ వైద్యానికి సిఎం జగన్ నుంచి హామీ లభించింది. శుక్రవారం నర్సీపట్నం వచ్చిన సీఎం జగన్‌కు తన కుమారుడు నీరజ్ ఆరోగ్య పరిస్థిపై తల్లి నాగమణి వైసిపి సోషల్ మీడియా సభ్యు రాలు దంట్ల నాగసీతత సాయంతో సీఎం జగన్‌ను కలిసి పరిస్థితిపై కాన్వాయి వద్ద వివరించారు. దీనిపై స్పందించిన సీఎం జగన్ విద్యార్థి నీరజ్ ఆరోగ్య పరిస్థితి పై అరా తీశారు. ప్రభుత్వం తరుపున సాయం అందించేందుకు హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలు పరిష్కరించానలి పక్కనే ఉన్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌కు సూచించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ నిజాం ఆసుపత్రిలో విద్యార్థి నీరజ్‌కు బోన్ మేరో ప్లాంటేషన్‌కు సుమారు రూ 30 లక్షలు వైద్య ఖర్చులు అవసరం కాగా నీరజ్ తల్లి దండ్రులు నిరు పేదలు కావడంతో వైద్యం చేయించ లేకపోతున్నారు. దీనిపై ఇప్పటికే పలువురు దాతలు స్పందించి తమ సాయం అందిస్తూండగా ప్రభుత్వ సాయం కోసం సీఎం జగన్‌కు వినతిపత్రం అందజేశారు. సీఎం హామీతో నీరజ్ కుటుంబ సభ్యులతో పాటు కొత్తకోట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

కైలాస పట్నం బాలికకు అభయం

కోటవురట్ల:కైలాసపట్నం గ్రామానికి చెందిన వెంకట దుర్గ నికిత లివర్ వ్యాధితో బాధపడుతుంది. సీఎం పర్యటనలో బాలికతో పాటు కుటుంబ సభ్యులు హెల్ప్ మీ సీఎం సార్ బ్యానర్ ప్రదర్శించడంతో అది గమనించిన సీఎం సంబంధిత అధికారులతో సమాచారం రప్పించుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక చికిత్సకు సుమారు 15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే కుటుంబ సభ్యులకు సహాయం అందజేయాలని కలెక్టర్ రవి శుభాష్ కు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంగవైకల్య చిన్నారికి అండ

గొలుగొండ :కొత్తఎల్లవరం గ్రామానికి చెందిన పెట్ల వెంకటలక్ష్మి, సత్తిబాబు దంపతుల అంగవైకల్యంతో ఉన్న కుమార్తెను సీఎం జగన్ చూశారు.పాపను పరామర్శించిన సిఎం తల్లిదండ్రుల నుంచి వివరాలు తెలుసుకొని వైద్యం నిమిత్తం కలెక్టర్‌కి బాధ్యతలు అప్పగించారు.

సిఎం పర్యటన నేపథ్యంలో..

పలు పార్టీల నేతల అరెస్టు

ప్రజాశక్తి-మాడుగుల: నర్సీపట్నంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో మండలంలోని పలువురు టిడిపి నేతలను శుక్రవారం గృహ దిగ్బంధనం చేశారు. టిడిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి, పొంగలిపాక గ్రామానికి చెందిన వుందూరు దేముడును ఆయన గృహంలో బయటకు రాకుండా కట్టడి చేశారు. మండలంలోని పలువురు టిడిపి నేతలను వారి ఇళ్ల నుండి బయటకు రానీయకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పింఛన్ల తొలగింపు, రహదారుల పరిస్థితి వంటి సమస్యలను ముఖ్యమంత్రి పర్యటనలో నేతలు ఆందోళన చేస్తారని సమాచారంతో పోలీసు శాఖ ముందస్తుగా అరెస్టు చేసింది.


మాడుగులలో అదుపులో నేత

నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో నాయకులు

నర్సీపట్నంటౌన్:సీఎం పర్యటనలో భాగంగా పోలీసులు టిడిపి, జనసేన, సిఐటియు, సిపిఎం నాయకులను అరెస్టులు చేసి స్థానిక టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చేసి గొలుగొండ పోలీస్ స్టేషన్కు తరలించారు. వీరిలో నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ దానిమిరెడ్డి మధు, కౌన్సిలర్ రావాడ నాయుడు, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, టిడిపి నాయకులు కొరుపోలు అప్పలరాజు, నర్సీపట్నం టీడీపీ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, రుత్తల కృష్ణ, నర్సీపట్నం మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగ స్వామి, జనసేన నాయకులు రాజాన వీర సూర్యచంద్ర, సిఐటియు నాయకులు అడిగర్ల రాజులను పోలీస్ స్టేషన్కు తరలించారు. సీఎం సభ పూర్తయిన తర్వాత వీరిని విడిచి పెట్టారు.


నర్సీపట్నంలో అరెస్టైన నాయకులు

ఎస్.రాయవరం:మండలంలోని ధర్మవరం అగ్రహారం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.అప్పలరాజును, అడ్డురోడ్డులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణలను ముందస్తుగా గడిచిన రాత్రి గృహ నిర్బంధనం చేశారు. శుక్రవారం వేకువ జామునే ఇరువురు నాయకులను ఎస్.రాయవరం పోలీసు స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలీసులు చట్టాలను ఉల్లంఘించి నాయకులను గృహ నిర్బందాలు, అరెస్టులు చేయడం రాజ్యాంగ విరుద్ధం అని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న నేతలపై అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని, దీనిపై ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.అనకాపల్లి జిల్లాలో మూసివేసిన ఏటికొప్పాక, తాండవ, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు.మహా సంకల్ప పాదయాత్ర సందర్భంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి ఆదుకుంటామని సిఎం జగన్ హామీ ఇచ్చారని, మూడున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా పట్టించుకోలేదన్నారు.ఇదేనా రైతులను, కార్మికులను ఆదుకోవడం అని ప్రశ్నించారు. గత 3 సంవత్సరాల నుండి కార్మికులకు జీతాలు చెల్లించలేదని, ఫ్యాక్టరీలను మూసివేయడంతో ఉపాధి లేక పస్తులతో జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి, ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.

టిడిపి నేతల హౌస్ అరెస్టు

బుచ్చయ్యపేట:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన నేపథ్యంలో గురువారం రాత్రి నుండి తెలుగుదేశం నాయకులను బుచ్చయ్యపేట పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబును, తెలుగు యువత నాయకులు సిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తిని వడ్డాదిలోను, పార్టీ మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావును పెదపూడి గ్రామంలోను వారివారి స్వగృహాల్లో అరెస్ట్ చేశారు. శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

108 సిబ్బంది అరెస్టు

గొలుగొండ:ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి నర్సీపట్నం విచ్చేస్తున్న సందర్భంగా డివిజన్‌లో ఉన్న 108 సర్వీస్ సిబ్బంది తమ డిమాండ్లపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతుండటంతో వీరిని ముందస్తుగా అరెస్టు చేసి గొలుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, చిన్న చిన్న కారణాలతో తమ తోటి సిబ్బందిని తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని, ఇలా పలు డిమాండ్లపై వినతిపత్రం తో సీఎం కలిసేందుకు వెళ్ళిన తమను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారని 108 డివిజన్ యూనియన్ నాయకులు ఆరోపించారు.


పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న 108 సిబ్బంది

సిఎం సభకు భారీగా జనం

-కాన్వాయ్ మార్గంలో వినతుల స్వీకరణ -పోలీసులకు తప్పని అవస్థలు


భారీగా తరలి వచ్చిన జనం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: నర్సీపట్నంలో జరిగిన సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలను భారీగా తరలించారు. ఉదయం 6 గంటల నుండి గ్రామాలకు వాహనాలు చేరుకోగా ప్రజలను సభకు తరలించారు. డ్వాక్రా మహిళలను గ్రామంలో ఉండే వెలుగు సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు, పెన్షన్లను ఎరగా చూపిస్తూ ప్రజలను తరలించారు. సభా ప్రాంగణం చిన్నది కావడంతో దూరంగానే బస్సులు నిలిపివేయడంతో ఒక వంతు ప్రజలు ఇబ్బందులు పడుతూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వేకువజామున గ్రామీణ ప్రాంతాల్లో నుంచి ప్రజలను తరలించడంతో వారికి అందించిన ఆహార పొట్లాలు పాడవడంతో పాడవేశారు.

సిఎంకు వినతులు సమర్పణ

నర్సీపట్నంటౌన్:శుక్రవారం ఉదయం 10 గంటల 55 నిమిషములకు బలిఘట్టం హెలిపాడ్ వద్ద దిగిన సీఎం ప్రజలకు అభివాదం చేస్తూ మూడు కిలోమీటర్లు బహిరంగ సభ వరకు కాన్వాయ్ సాగింది. సీఎం కాన్వాయ్‌ని మధ్య మధ్యలో ప్రజలు వినతలు ఇచ్చేందుకు ప్రజలు రావడంతో కొంత సేపు నిలిపివేశారు. సీఎం రెండుసార్లు కాన్వాయ్ దిగి అభ్యర్థనలు స్వీకరించారు. 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గోపాలమిత్రులను ఆదుకోండి సార్ అంటూ బ్యానర్‌తో జిల్లా గోపాలమిత్రులు సీఎంకు బ్యానర్ చూపించడంతో సానుకూలంగా స్పందిస్తూ వినతిపత్రాన్ని అధికారులకు ఇవ్వమని నవ్వుతూ అభివాదం చేశారు. దీంతో నర్సీపట్నం సబ్ కలెక్టర్ భవాని శంకర్ వినతులను స్వీకరించారు. కొందరు మహిళలు వినతులు ఇచ్చారు.మూడు కిలోమీటర్ల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.


భోజనాలు చేస్తున్న పోలీసులు

పోలీసులకు తప్పని అవస్థలు

నర్సీపట్నంటౌన్: సీఎం పర్యటన నేపథ్యంలో నర్సీపట్నంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం 28న జరగాల్సి ఉండగా కొన్ని కారణాలతో రెండు రోజులుగా వాయిదా పడింది. 27న సాయంత్రమే నర్సీపట్నంకు పోలీసులు చేరుకున్నారు. బందోబస్తులో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాల నుంచి భారీ ఎత్తున సుమారు 1200 మంది పోలీసులను మోహరించారు. వీరికి పెద్ద బొడ్డేపల్లి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో వసతి ఏర్పాటు చేశారు. స్థానిక శివాలయం దగ్గరలో ఒక కల్యాణ మండపంలో భోజనాలు ఏర్పాటు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ నుండి భోజనాలు ఏర్పాటు చేసే స్థలానికి సుమారు ఒక కిలోమీటర్ దూరం నడిచి రావాల్సి ఉంది. దీంతో పోలీసులు నానా ఇబ్బందులకు గురయ్యారు. ఇంత ప్రాయసపడి భోజనాలకు చేరుకున్నప్పటికీ 100 మందికి సరిపడే స్థలంలో సుమారు 1200 మంది పోలీసులకు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఇందులోను ఇప్పటికే పెరుగుతున్న కరోనాపై ప్రచారం జరగడంతో భయాందోళన చెందారు.



ఆటోలో వస్తున్న మహిళలు

పోలీసులకు ఏర్పాటు చేసిన వసతి, భోజనశాలకు సిఎం సభాస్థలి చాలా దూరం కావడంతో నానా ఇబ్బందులకు గురయ్యారు. మరుగుదొడ్లు లేక మహిళా పోలీసులు ఇబ్బంది పడ్డారు.

ఇంత భారీ భద్రత నడుమ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కంటికి రెప్పలా కాపాడుతున్నా కనీస వసతులు, భోజనం ఏర్పాటు చేయడంలోనూ విఫలం చెందారని పోలీసులు పాత్రికేయుల వద్ద వాపోయారు.

కోటవురట్ల:నర్సీపట్నం మండలం జోగినాథపాలెం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు పెద్ద సంఖ్యలో మండలం నుంచి కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. మండలం నుంచి సుమారు 85 బస్సులు ఏర్పాటు చేశారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారు.